# కరివేపాకు చెట్టు

**జి. నరసింహమూర్తి**

అలా సూరీడు పొద్దున్నే వొత్తాడు సందాకకి మళ్ళీ యెక్కడికో యెళ్ళిపోతాడు. పగలు పోతాది. రేత్రి వత్తాది. అలా పగలూ రేత్రీ– సీకటీ, యెలుగూ, హుం– నా సిన్నప్పట్నుంచీ సూరీడు రాడం పోడం. అలా యెంతకాలంగా వొత్తూ పోతున్నాడో— యీ యిసయం మా పూర్వీకులికి కూడా తెలు– ఆళ్ళూ యిలాగే అప్పట్లో నాలాగే అనుకున్నారు గామోను– అనుకున్నాడు నందియ్య పైకప్పు తాటాకుల కప్పు వేపు అలాగే చూస్తూ.

నందియ్య కంటిమీద కునుకు రావడంలేదు. నేలమీద ఉన్న చింకిరి చాపమీద చివికి చిరిగిపోయిన ఓ చిన్న దుప్పటిమీద పడుకుని ఆలోచిస్తున్నాడు.

కంటినిండా కునుకు పట్టీ, కడుపునిండా బువ్వతినీ అతనికి చాలాకాలమయ్యింది.

మురిక్కాలవ పక్కన ఆ గుడిసె వేసుకుని యెన్నో నెలలు కాలేదు నందియ్యకు. ఆ గుడిసెలో కాలుపెడితే, మురిక్కాలవ పోటుమీద ఉందో పాటుమీద ఉందో చటుక్కున తెలిసిపోతుంది. ఎందుకంటే వల్లంలో ఉన్నగుడిసె కనుక గుడిసెలో ఇవకకొడతాది. ఆగుడిసెలో కాలుపెడితే దుఃఖాన్నీ శ్రమనీ చాలా సన్నిహితంగా స్పృశించినట్లు వొళ్ళు ఒక్కసారిగా గగుర్పొడుస్తాది ఆ చల్లదనానికి.

ఆ చల్లదనంలో నందియ్య కార్చిన కన్నీరు ఉంది.

ఆ చల్లదనంలో నందియ్య ఓడ్చిన చెమట ఉంది.

అతను సుఖించిందెప్పుడు ?

ఇంకా సుఖపడేదెప్పుడు ?

దాని గురించి యెవరైనా ఆశించి ఉండొచ్చునేమోగాని అతను మాత్రం యెన్నడూ వాంఛించలేదు.

అతని తల ముగ్గుబుట్టలా మెరిసిపోయింది. ఎండకీ వానకీ చలికీ రాటు తేరిపోయిన శరీరం కడకి ముసలితనం వల్ల మోటు దేరిపోయి వాటికేమీ చింతించేటట్టు లేకుండాఅయిపోయింది.

ముఖంమీద ముడతలు తేలాయి, మాసిపోయిన బవిరిగడ్డం నందియ్యకు వికారంగా కనిపించదు. అతనికి అదో అలంకారంలా అవుపిస్తాది.

కల్లు, సారా తాగడు. పొగ పీల్చడం అతనికి యేవగింపు. నందియ్యకు యే గాంధీమహాత్ముడూ ఆదేశం యివ్వలేదు.

జరిగిపోయినవి గుర్తు తెచ్చుకోవడం నందియ్య మరచిపోయాడు. జరగబోయేవాటిని అప్పుడప్పుడూ తలుచుకొంటాడు. గతంలో అతను యిప్పుడేమిటో అప్పుడూ అంతే

అతని భార్యపోయి ఇరవై సంవత్సరాలు అయింది. ఆమె పోతూ పోతూ ఓ మగబిడ్డను నందియ్యకు వదిలేసిపోయింది. ఆ బిడ్డే యిపుడు తాను ఆలోచించాల్సివాడు. ఆ బిడ్డనే తలుచుకుంటాడు నందియ్య.

తన కొడుకు రత్నరాజు యింకో సంవత్సరంలోపునే ఇంజనీరయి యింటికితిరిగొస్తాడు. పెద్ద ఉద్యోగం దొరుకుతుంది. తనకి పెట్టాలీ, పోయాలన్న బాధలేదు. తన ముసలి బతుక్కి ఆధారం ఉంది. కొడుకుమీద ఆధార పడాల్సిన అగత్యంలేదు. ఎంత పెద ఉద్యోగస్తుడయినా వాడికుండే సాధకబాధకాలు వాడికీ ఉంటాయని నందియ్యకు తెలుసు. వచ్చే స్కాలర్‌షిప్ మీదా అడపాదడపా తాను పంపే సొమ్ముల మీద అలా యింజనీరింగ్ ఆఖరి సంవత్సరంలో కొచ్చేశాడు యెక్కడా ఆగిపోకుండా.

అందరిలా షోకులూ సరదాలూ చేసే వాడయితే అంత చదువు ఈదుకొచ్చేవాడు కాడని నందియ్యకు తెలుసు.

"నీ కొడుకు యింజనీరు అవుతాడు లేరా నందిగా" అంటే తనకి సిగ్గుగానూ ఉంటాది. ఓ పక్క 'ఓ అంత గొప్ప ఉద్యోగంలోకెళ్తాడు కామోను" నన్నా గర్వం కూడా కలుగుతుంది నందియ్యకు. ఆ ఆనందంతో కూడిన గర్వమే తన మనస్సుకు బలం యిస్తుంది. ఆ మనసు కొచ్చే బలమే తన వొంటికొస్తున్న బలం.

కొడుకు ఇంజనీరయ్యి యింటికొస్తాడు. బాగానే ఉంది. కాని వచ్చిన తర్వాత ఆటువంటి చదువున్నా కుర్రాడు ఉండాల్సిన యిల్లేనా అది. పట్టి గుడిసె. దూరి లోనకు రావాల్సి వచ్చినట్టు రావాలి. లోనకొచ్చి చూస్తే యేముంది ?— కుక్కి మంచం. చిరిగిపోయిన పాతలూ, అంచులు విరిగిపోయిన కుండలు, అదే అతని స్థిరాస్థిలోకి లెఖ్ఖవచ్చేది.

తన బతుకు తెరువుకి యింతకాలం సహాయంగా ఉంటూ వచ్చింది యే మనిషీకాదు.

తనని పెంచుకుంటూ కనికరించింది పట్టి మ్రానే!

నందియ్య తాతలనాటి ఓ నాలుగు సెంట్ల భూమి పెద్దరాజు పొలం పక్కన ఉండిపోయింది, అందులోనే పాతకాలంనాటి ఓ మట్టి గోడల యిల్లు. కాని అది అలాగే అక్కడే హరించుకుపోయింది.

కొడుకును చదివించుకోవడానికి ఆ నాలుగు సెంట్ల భూమీ అమ్ముకోవాల్సి వచ్చింది. కట్టుకున్న భార్యపోయింది. కనుక్కున్న బిడ్డ అభివృద్ధిలో కొస్తుంటే తాతల్నాటి నాలుగు సెంట్ల భూమి కోసమూ చూస్తుంటే ఇంతకాలం

గతంలో అతను ఇప్పుడేవిటో అప్పుడూ అంతే అతని భార్య పోయి ఇరవై సంవత్సరాలు అయింది అమె పోతూ పోతూ ఓ మగ బిడ్డను నందియ్యకు వదిలేసిపోయింది. ఆ బిడ్డే ఇపుడు తాను ఆలోచించాల్సినవాడు. ఆ బిడ్డనే తలచుకుంటాడు నందియ్య



చదువుకున్నా వాడిని జీవించి ఉండగా చితి మీది కెక్కించినట్లు ఉండదూ!

తన కెవరూ లేకపోయినా, కొన్ని సంవత్సరాలుగా తనని రక్షించుకుంటూ వస్తున్న కరివేపాకు చెట్టు తన దేవుడు.

పెద్ద వృక్షంలా పెరిగిపోయిన చెట్టు అది. పొద్దున్నే రెండు తాటాకు బుట్టల్లోనూ కోసుకుని కావిడేసుకు ఊరంతటపోతే డబ్బులకూ, బియ్యానికీ, వడ్లకూ అమ్ముకుని దాంతోనే కాలక్షేపం చేస్తున్నాడు నందియ్య. మిగిలిన డబ్బులు దాచి కొడుక్కి పంపుతున్నాడు.

కరివేపాకు చెట్టే కల్పవృక్షం తనకి.

అయితే అది తనని పెంచుతుంది గాని అది పెదరాజుకి నాలుగు సెంట్లూ అమ్మేటప్పుడు ఆ భూమితో సహా పెద్దరాజుకి స్వంతమయిపోయిన మాట వాస్తవమే.

అలా అమ్మేటప్పుడు నందియ్య పెద్దరాజుకి వో షరతు మీద అ భూమి అమ్మాడు. తాను బతికినంతకాలమూ ఆ కరివేపాకు కోసుకోవడానికి కనికరించమని. అదే తన బతుకు తెరువు అన్నాడు నందియ్య.

పెద్ద రాజు అప్పుడు కాదనలేదు. తన పొలంపక్క ముక్క గనుక అది తన పేరన రిజిష్టర్ అయ్యేందుకే అతని ఆరాటం.

"వారేయ్ నందిగా! కరివేపాకంతా కోసుకుని పచ్చడి చేసుకుంటామేంట్రా. నువ్వే దాని ఆకు కోసుకుందువుగాన్లే" అన్నాడు పెద్దరాజు.

"మీ పాదాలకి దండాలు బాబూ. నన్ను కనికరించారు" అని తన కృతజ్ఞత ఎలా చెప్పుకోవాలో తెలియక ఉక్కిరిబిక్కిరయిపోయాడు.

పెద్దరాజు సబ్ రిజిష్టార్ ఆఫీసులో ఆ నాలుగు సెంట్లూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత నందియ్యని పిలిచి యివ్వాల్సిన దానికంటే అయిదు వందలు తగ్గించి యిచ్చాడు సొమ్ము.

"ఇదేంటి బాబయ్యా?" అంటే కరివేపాకు కోసుకుంటానన్నావ్‌గా. మరి ఉత్తినే కోసుకు దొబ్బుదా మనుకున్నావేంట్రా?" అన్నాడు కరుగ్గా.

"తమరికి ముందే సెప్పానుకదండీ. నేను బతికినంతకాలం కరివేపాకు కోసుకుని యేటో కాసిని గంజి తాగుతానని"

"యిక్కణ్ణుంచి తాగు. భూమి అమ్మినందుకు డబ్బిచ్చా కద్రా" అనేసి వెళ్ళిపోయాడు తన మనుషుల్తో.

నందియ్య సగం చచ్చిపోయాడు.

రిజిస్ట్రేషన్ అయిపోయింది. ఇక తానేం చెయ్యగలడు. తనకి మేలుచేసే వాళ్ళెవరు. పెద్దరాజుని అడిగే నాధుడెవరు. వాళ్ళంతా పెద్ద వాళ్ళు. వాళ్ళు చెప్పిందే న్యాయం.

నందియ్యకు కూడు తినబుద్ధి కాలేదు ఆ రాత్రి. కొడుకు చదువుకి డబ్బు అవసరంఉండి అమ్మాడు కనుక పోనీ అది కొడుక్కి ఉపయోగపడితే అదే చాలు.

మర్నాడు పోస్టు దగ్గరకెళ్ళి ఆ డబ్బు

కొడుక్కి పంపిస్తూ మనియార్డరు ఫారం మీద "నువ్వు బాగా చదువుకో బాబూ" అన్న ముక్క రాయించి మెల్లిగా గుడిసెకు తిరిగొచ్చాడు.

కొడుకు చదువు సాగుతూనే వుంది.

తన జీవనాధారం ఆ కరివేపాకు చెట్టు మీదనే గడుస్తుంది.

ఎప్పుడు తెల్లవారుతుందానని అలా వీధి కళ్ళతో పడున్న నందియ్యకు తొలి కోడికూత వినిపించగానే కావిడి సర్దుకొని కరివేపాకు చెట్టుకాడికి బయలుదేరాడు.

అంత పొద్దున్నే చీకటిచాటున కరివేపాకు దూయడం తనకి కుదరదని నందియ్యకు తెలుసు. అయినా లోన తాపత్రయం తనది. నాలుగు డబ్బులు ఎక్కువ సంపాయిస్తే కొడుక్కి చాయవచ్చునని నందియ్య ఆరాటం.

నందియ్య వెళ్ళి కరివేపాకు చెట్టు కింద మూంచు పట్టుకుని కూర్చొన్న చాలాసేపటికి వెలుగురేఖలు విచ్చుకున్నాయి. అతను కరివేపాకు దూసుకుని కావిడి సర్దుకుంటూంటే పెద్దరాజు ఇటికి ఆమపని చేస్తున్న రెండెండ్ల బండ్లు అటు వేపుగా వచ్చాయి.

పెదరాజుకి ఇటికామలు తీయించిఅమ్మడం వల్ల మంచిలాభం ఉందని ముమ్మరంగా ఇటుక పని చేయిస్తున్నాడు. ఎటు చూసినా పని ముమ్మరంగా సాగుతుంది.

నందియ్య ఊళ్ళోకి వెళ్తూ పెదరాజు ఇంటి గుమ్మం దగ్గిర కరివేపాకు యిచ్చేందుకు ప్రహరీ లోనకెళ్ళాడు.

అప్పుడే పెదరాజు లేచి వీధి గుమ్మం దాటి అరుగుమీద కొచ్చాడు.

"యేంట్రా నందిగా. ఇలా వొచ్చావ్,"
పెదరాజు అరుగుమీదున్న పడక కుర్చీలో కూర్చుంటూ అడిగాడు.

"కరేపాకు యిచ్చి యెల్దామనండి"

"చెట్టు బావుందా?"

"తమ దయ"

"మొదలు బాగా ఊరిందా?"

"సిగురు బాగానే ఉంది బాబూ"

"అవున్లే! బాగా ముదర చెట్టు కదూ,"

"యెప్పుడో మా ముత్తాత కాలం నుంచీ ఉన్న చెట్టు బాబూ"

"అవునవును. వొరేయ్ కిట్టిగా, ఆదేదో కరేపాకు యిచ్చిపోవడానికొచ్చాడు. పుచ్చుకొని లోనియ్యి" అని తన పాలేరు కుర్రోడికి పురమాయించాడు.

అలా నందియ్య కరివేపాకు చేటడుపోసి పెదరాజుకు దండాలు చెప్పుకుని కావిడెత్తుకుని ప్రహరీ దాటుతూంటే మల్లన్న అప్పుడే లోనకొచ్చాడు.

మల్లన్న పెదరాజుకి అప్పుడప్పుడూ సలహాలిస్తుంటాడు. ఒక్కోసారి పెదరాజు సలహా మీద ప్రళయాలు సృష్టిస్తాడు మల్లన్న పట్టి పోరంబోకు.

"నందిగాడికొడుకు యింజనీరయ్యి వచ్చేస్తాడండోయ్" అన్నాడు మల్లన్న వెటకారంగా.

తన యిద్దరి కొడుకులూ అక్షరంముక్క లేకుండా పోయినందుకూ, నందియ్యలాటివాడి కొడుకు ఇంజనీరవుతున్నందుకూ పెదరాజుకి కడుపుమంట.

"కానీ వెనకాధారంలేని యెదవలు కలక్టర్లూ యింజనీర్లూ అయిపోతున్నారు గదండీ"—
అన్నాడు మల్లన్న అరుగుమీద చతికిలబడుతూ.

పెదరాజుక్కూడా అదేబాధ. అవతలివ్యక్తి అది కక్కేశాడు. తాను మాత్రం అది దిగమింగుకుంటున్నాడు.

అతని గుండెల్లో సలుపుల టిడి ప్రారంభమయ్యింది.

అది అణుచుకోడానికి తాత్కాలికంగా ఒకే మార్గం. లోననుంచి పొగాకుకాడ రప్పించుకుని చుట్ట చుట్టుకొని వెలిగించాడు. అది వెలిగించేసరికి పెదరాజు బుర్రలో యేదో ఆలోచన తగ్గుమంది

కుర్చీలోంచి లేచి గబగబా కరివేపాకు చెటున్న నాలుగుసెంట్ల చెక్కదగ్గరికి నడిచాడు వెనకాల మల్లన్నకూడా వెళ్ళాడు

రెండ్రోజులతర్వాత యధారీతిగా నందియ్య పక్క ఊళ్ళో కరివేపాకు అమ్ముకుంటున్నాడు యింటింటికీ తిరిగి.

అతనికి తెలిసిన మనిషొకడు అలా సైకిల్ మీద వెళ్తూ యేదో పనిమీద నుంచునిఉన్నాడు. అంతల్లో నందియ్య కరివేపాకు కావిడితో కనిపిస్తే "యేమయ్యా రేపణ్ణుంచి కరివేపాకు అమ్మవా?" అడిగాడు

"అదేంటిబాబూ?" నందియ్యకేమీ అర్థం కాలేదు

"అదేంటి యేమీఎరగనట్టు మాటాడతావ్?- నువ్వు రోజూ కరివేపాకు కోసేచెట్టును పెదరాజు నరికించేస్తున్నారు"

తన నెత్తిమీద గొడ్డలిపెట్టులా ఉంది ఆమాట.

"అవునయ్యా-నేను కళ్ళారా చూశాను" అంటూ తక్కిన వివరాలు కొన్ని చెప్పాడు.

నందియ్య తన భుజాన ఉన్న కావిడ అక్కడే వదిలేసి పరుగు నడకన ఆ చెట్టు కాడికి వచి పడేసరికి చాలా పనయిపోయింది.




బుట్టలో

"నా బుట్టలో ఏమున్నదో చెబితే బుట్టలో జామకాయలన్నీ ఇచ్చేస్తా" అన్నాడు ఆర్భకరావు

"నాకు తెలీదు" తక్కువ చెప్పాడు అమాయకరావు.

-వి. వి. సురేష్‌కుమార్ (ధవళేశ్వరం)

దొరికాడు —సీత





## సమాధి

"మాఆయన్ని మూడునెల్ల క్రితం సమాధి చేశాను" అంది గంగమ్మ, రంగమ్మతో.

"అయ్యో పాపం....ఆయనేంచేశాడు?" అంది రంగమ్మ.

"ఏంచెయ్యలేదు, చచ్చిపోయాడు" అంది గంగమ్మ.

—ఎస్. సత్యనారాయణ (హైద్రాబాద్)

పచ్చగా నవనవలాడుతూ తనపాలిట కల్ప వృక్షంలా ఉండే కరివేపాకు కొమ్మలన్నీ తెగి నేలమీద పడిఉన్నాయి.

వెయ్యి బాహువుల్లాటి కొమ్మలు తనని అక్కుళ్ళలో దాచుకుని పెంచి రక్షించేవి. అవన్నీ తెగి తునాతునకలై పోయాయి.

చెట్టుకి చివర లావుపాటి పగ్గంవేసి కింద యిద్దరు పట్టుకుని నుంచున్నారు.

పెద్ద రంపం చెట్టు మొదలిమీద వేశారు త్వరగా పని పూర్తిచేసుకుపోవడానికి.

"బాబూ! చెట్టును నరక్కండి" అంటూ భోరున యేడుస్తూ దానిని కావిలించుకు పట్టుకున్నాడు నందియ్య.

నందియ్య యేడుపుకి అవతల ఇటుకుపనిలో వున్న కూలీలంతా విరగబడి వింతగా చూస్తున్నారు.

చలాకీగా వ్యవహారం నడిపిస్తే గొడవ వదిలిపోతాదని పెదరాజు.

"యేంట్రా—ఈడికి మతిపోయిందేంట్రా—నేనేదో యిటుకామలోకి చెట్టు కొట్టించుకుంటూంటే అడ్డం పడతాడు!" అన్నాడు లౌక్యంగా—

"యిది లేపోతే నేనెలా బతకను బాబూ—నేను బతికినంత కాలమూ నాకు దీన్ని వొదుల్తానన్నారు. నాకివ్వాల్సిన సొమ్ములోంచి దీనికని కోసుకున్నారు. యిపుడు నన్ను అన్నాయం చెయ్యకండయ్యా" అంటూ బతిమిలాడాడు నందియ్య.

అంతా విస్తుపోయి చూస్తున్నారు. పెదరాజుకి అంతా సరదాగా ఉంది. నందియ్య యేడుస్తూంటే పెదరాజు ముసిముసి నవ్వులు నవ్వుతూ" ఆ రంపం చాలా పదునుగా ఉంది గాని నువ్వు ఆ చెటుమొదల్ని వొదులు" అంటూ హెచ్చరించాడు.

కరివేపాకు చెట్టుని చూస్తుంటే గుండె చెఱువై పోతుంది.

పేదవాడి బతుకులాటిది కరివేపాకు. అవసరానికి బాగా వాడుకుని పనయ్యాంతర్వాత ఏరి పారేస్తారు. కొందరి బతుకుల్తో మరికొందరు ఆడే ఆటే అది.

పెదరాజు నందియ్యను పక్కకులాగించేసి నవ్వేకుంటున్నాడు.

❋


పోస్టల్ కోచింగ్‌ద్వారా ఉత్తీర్ణులుకండి!

1979 లో 8వ తరగతి పాసైనవారు 1982లో ఇంటర్‌కు అర్హులు. 1977 లో SSC లేక 1978లో ఇంటర్ పాసైనవారు బి.ఎ/బి.కాం. (ఫైనల్) 1981 కి అర్హులు. బి.ఎ.బి.కాం; ఎం.ఎ/ఎం.కాం (ఫైనల్)కు అర్హులు. ప్రాస్పెక్టస్‌కై రు. 5/-లు ఎం.ఒ. చేయండి.

ఉషా ఈవినింగ్ కాలేజి (రిజిష్టర్డు)

1-7-378, బాకారంరోడ్, హైదరాబాద్-48

H.O. టి. నగర్, మద్రాసు-17